ఎంపీ జోగినిపల్లి సంతోష్‌కుమార్‌కు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో సంతోష్‌కుమార్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.
-ఆర్మూర్‌టౌన్, డిసెంబర్7

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

మాక్లూర్ తండాలో సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్

డిచ్‌పల్లి/ ఇందల్వాయి, డిసెంబర్ 7: ఇందల్వాయి మండలంలోని మాక్లూర్ తండా గ్రామంలో తహసీల్దార్ వెంకట్‌రావు, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలో ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ శనివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే వివరాలను యాప్‌లో క్లుప్తంగా పొందుపర్చాలని సిబ్బందికి సూచించారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హోటల్‌లోని ఇడ్లీలో బొక్క

మోస్రా (చందూర్) డిసెంబర్ 7: మోస్రా మండల కేంద్రంలోని జనతా హోటల్‌కు టిఫిన్ చేసేందుకు ఓ వ్యక్తి శనివారం ఉదయం వెళ్లాడు. ఇడ్లీ ఆర్డర్ చేయగా.. అందులో చికెన్ బొక్క వచ్చింది. దీంతో హోటల్ యజమానిపై ఆగ్రహం వ్యక్తంచేశాడు. ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ధర్పల్లిలో సామూహిక మహాపడిపూజ

ధర్పల్లి, డిసెంబర్ 7: అయ్యప్ప మాలధారులు, గ్రామస్తులు కలిసి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం అయ్యప్ప మహాపడిపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భజనలు భక్తులను అలరించాయి. మాలధారులు, భక్తులకు భిక్ష ఏర్పాటుచేశారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కును అందజేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి, డిసెంబర్ 7: ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండలాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చెక్కులను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఆయనవెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్, నాయకులు చెలిమెల శ్రీనివాస్, చెలిమెల నర్సయ్య, మిట్టాపల్లి గంగారెడ్డి, మహేందర్, అశోక్, గంగారెడ్డి ఉన్నారు.

అవినీతి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

జిల్లా జడ్జి సునీత కుంచాల

మాట్లాడుతున్న జిల్లా జడ్జి సునీత కుంచాల

వినాయక్‌నగర్, డిసెంబర్ 7: అవినీతి రహిత సమాజం కోసం కృషి చేద్దామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పిలుపునిచ్చారు. అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల్లో భాగంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి అవినీతి అడ్డుగోడలా నిలుస్తున్నదని, దాన్ని తొలగించాల్సిన అవసరం ఉన్నదన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏసీపీ రాజా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. లంచం ఇవ్వ డం, తీసుకోవడం నేరమన్నారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ.. తమ శాఖ అవినీతిని రూపుమాపడానికి శ్రమిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఏసీబీకి సహకరించిన ఫిర్యాదుదారులు శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్‌కు ప్రశంసా పత్రాలు అందజేశారు.

సాయుధ దళాల కృషితోనే ప్రశాంత జీవనం

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, డిసెంబర్ 7: సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు జెండా ఊపి ప్రారంభించారు. సైనిక సంక్షేమ నిధికి ఆయనతోపాటు అదనపు కలెక్టర్ అంకిత్, కలెక్టరేట్ ఉద్యోగులు విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాయుధ దళాల కృషితోనే దేశ ప్రజలందరూ ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ వారు, వారి సేవల పట్ల గౌరవ భావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమశాఖ ఇన్‌చార్జి అధికారి రమేశ్, కార్యాలయ సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.ప్రసాద్, కార్యదర్శి బి.రవికాంత్, ఎం.దివాకర్‌రెడ్డి, గుజరాతి మోహన్, అబ్రహం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మి, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాపిరెడ్డి, ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయాలి

బహుమతిని అందజేస్తున్న అదనపు కలెక్టర్

ఖలీల్‌వాడి, డిసెంబర్ 7: విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేస్తూ.. భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. నగరంలోని ఎస్ఎఫ్ఎస్‌లో శనివారం నిర్వహించిన ఇన్‌స్పైర్, సైన్స్‌ఫేర్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందజేశారు. తమ చుట్టూ ఉన్న వనరులను సంరక్షించే బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈవో అశోక్‌తోపాటు గంగాకిషన్, సీతయ్య, వాసుదేవారావు, సాయిరెడ్డి, కాంతారావు, సురేశ్, నరేశ్, మోహన్, గౌడ్, రేణు, మంజూష, సుశీల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ కోసం స్థల పరిశీలన

సిరికొండ, డిసెంబర్ 7: మండలానికి మంజూరైన ఐటీఐ కాలేజీ భవన నిర్మాణం కోసం ఆర్డీవో రాజేంద్రకుమార్ శనివారం స్థలాన్ని పరిశీలించారు. మండలంలోని చిన్న వాల్గొట్‌లో స్థలాన్ని పరిశీలించిన ఆయన.. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఆయనవెంట తహసీల్దార్ రవీందర్‌రావు, గ్రామస్తులు గోవర్ధన్, మహిపాల్ ఉన్నారు.

మహిళ అదృశ్యం

వినాయక్‌నగర్, డిసెంబర్ 7: నగర శివారులోని గంగస్థాన్ ఫేస్-1లో నివసించే గట్ల విజయ శుక్రవారం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు శనివారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఆరిఫ్ తెలిపారు. వివరాలు తెలిసిన వారు రూరల్ ఎస్సై 8712659849, సౌత్ సీఐ 8712659847 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పోలీసుల స్పెషల్ డ్రైవ్

వినాయక్‌నగర్, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలో పోలీసులు శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని మొత్తం 60 వాహనాలను సీజ్ చేశారు. సంబంధిత పోలీస్‌స్టేషన్లకు వాటిని తరలించి, కేసు నమోదు చేసినట్లు ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి తెలిపారు.

బాధితురాలికి ఆర్థిక సహాయం

సిరికొండ, డిసెంబర్ 7: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామానికి చెందిన స్రవంతికి నాయక్‌పోడ్ ఉద్యోగులు, గ్రామ కులస్తులు కలిసి శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. నాల్గో తరగతి చదువుతున్న స్రవంతి కూతురు ఇటీవల మరణించింది. స్రవంతి భర్త నవీన్ గతంలోనే మరణించడంతో ఆమె ఒంటరిగా మారింది. ఆమె దీనస్థితిని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న నాయక్‌పోడ్ ఉద్యోగస్తులు రూ.62వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. నాయక్‌పోడ్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్, ఉపాధ్యక్షుడు మూడ అశోక్, ఉద్యోగుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి రవితోపాటు మోహన్, ధోని, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

ఖలీల్‌వాడి, డిసెంబర్ 7: నిజామాబాద్‌లోని ఖలీల్‌వాడిలో విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో సేవలను అందించడం తమ లక్ష్యమన్నారు. విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ ఎండీ, సీఈవో సుప్రితారెడ్డి మాట్లాడుతూ నమ్మదగిన సేవలను అందిస్తామన్నారు.

సీఎం కప్ క్రీడలకు జట్ల ఎంపిక

రుద్రూర్, డిసెంబర్ 7: సీఎం కప్ క్రీడల కోసం రుద్రూర్, వర్ని మండలాల్లో గ్రామ స్థాయి జట్ల ఎంపికను అధికారులు శనివారం ప్రారంభించారు. సులేమాన్‌నగర్‌లో వాలీబాల్ పోటీలు నిర్వహించి తుది జట్టును మండల స్థాయికి ఎంపిక చేశారు. ఈనెల 10, 11, 12 తేదీల్లో మండలస్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రుద్రూర్ ఎంపీడీవో సురేశ్ బాబు, తహసీల్దార్ తారాబాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశంలో వాగ్వాదం

కంఠేశ్వర్, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో మైనార్టీ విభాగం నాయకుడితో ఓ కార్యకర్త వాగ్వాదానికి దిగాడు. ప్రజాపాలన విజయోత్సవాల ఇన్‌చార్జి ఎదుటే ఇలా జరగడం గమనార్హం. కాంగ్రెస్‌లో ఇలాంటివి మామూలే అని అక్కడున్న వారు చర్చించుకున్నారు.

108 అంబులెన్స్‌ల కేటాయింపు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 108 అంబులెన్స్‌లను మంజూరు చేసింది. వాటిని ధర్పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, రుద్రూర్, ఎడపల్లి, పొతంగల్, సాలూరా మండలాలకు కేటాయించినట్లు డీఎంహెచ్‌వో రాజశ్రీ శనివారం తెలిపారు. ప్రజలు వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చందూర్, డిసెంబర్ 7: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఐదుగురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ శనివారం అందజేశారు. బాన్సువాడలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వర్ని ఏఎంసీ చైర్మన్ సురేశ్‌బాబు, చందూర్ ప్యాక్స్ చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ హైమద్, నాయకుడు నర్సాగౌడ్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

డిచ్‌పల్లి, డిసెంబర్ 7: గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా కార్యదర్శి జీపీ గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికుల బతుకులు అగమ్యగోచరంగా మారయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో డిసెంబర్ 13వ తేదీన ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ఆసిఫ్‌ఖాన్, సాయిలు, శేఖర్, కిరణ్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్ష

కంఠేశ్వర్, డిసెంబర్ 7: నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన దీక్ష రెండో రోజు శనివారం కొనసాగింది. తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు. వారి దీక్షకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్, ప్రధాన కార్యదర్శి నరేశ్, కోశాధికారి ధ్రుపత్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు కృపాల్‌సింగ్, రవీందర్, రాములు, గంగప్రసాద్ సంఘీభావం తెలిపారు. భూపేందర్, విజయ్, అష్రఫ్‌అలీ, జలంధర్, రాజు, నవీన్, హిమబిందు, రేఖ, విజయ, రజిత, స్వప్న, కవిత తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ధర్పల్లి, డిసెంబర్ 7 : మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం రాత్రి దాడి చేసి ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 9.90 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సివిల్ సప్లై అధికారులకు సమాచారమిచ్చి, కేసు నమోదు చేశామని చెప్పారు.

అటవీ జంతువుని వేటాడిన వ్యక్తిపై కేసు

వినాయక్‌నగర్, డిసెంబర్ 7: నిజామాబాద్ అటవీ ప్రాంతంలో జంతువును వేటాడిన వ్యక్తిని ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. నిజామాబాద్ రూరల్ పరిధిలోని గుండారం గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన శేఖర్ శనివారం ఓ ముండ్లపందిని చంపినట్లు ఫారెస్టు అధికారులు గుర్తించారు. దీంతో అతడిపై కేసు నమోదు చేశారు.

కళాశాల తనిఖీ

డిచ్‌పల్లి, డిసెంబర్ 7: డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ శనివారం తనిఖీ చేశారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమయపాలనను పర్యవేక్షించారు. అధ్యాపకుల బోధనను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. అధ్యాపకులు ప్రణాళికాబద్ధంగా బోధిస్తూ.. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. కాలేజీలో లైబ్రరీ, సైన్స్ ప్రయోగశాల నిర్వహణ కోసం నిధులు సమకూరుస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ చంద్రవిఠల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేసిన మాజీ మంత్రి వేముల

ఏర్గట్ల, డిసెంబర్ 7: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు చిటిమల పౌలింగ్‌కు రూ.లక్షా 20వేల ఎల్వోసీ కాపీని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం అందజేశారు. తన బంధువు అయిన నగేశ్ బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా.. ఈ విషయాన్ని వేముల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వెంటనే నిమ్స్ వైద్యులతో మాట్లాడారని పేర్కొన్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్వోసీ మంజూరు చేశారని పేర్కొన్నారు.

బస్టాండ్‌లో మేకల సంత.. ప్రయాణికుల ఇబ్బందులు

నవీపేట, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం మేకల సంత కొనసాగడంతో ప్రయాణికులతోపాటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. డిసెంబర్‌లో శుభముహూర్తాలు ఎక్కువగా ఉండడంతో జీవాలను పెద్దసంఖ్యలో తరలించారు. దీంతో మార్కెట్ స్థలం కిక్కిరిసిపోవడంతో ఆర్టీసీ బస్టాండ్‌లో వ్యాపారులు మేకల క్రయ విక్రయాలు చేపట్టారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్సీ, బీసీ హాస్టళ్లు, బాలుర పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంతజరుగుతున్నా ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

కుక్కల దాడిలో పదకొండు మందికి గాయాలు

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 7: పట్టణంలోని 36వ వార్డులో శుక్రవారం రాత్రి వీధి కుక్కలు వీరంగం సృష్టించాయి. 36వ వార్డుతో పాటు హుస్నాబాద్, గోల్‌బంగ్లా కాలనీల్లో 11 మందిపై దాడి చేసి గాయపర్చాయి. ఇందులో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. గాయాలైన వారిని ఏరియా దవాఖానకు తరలించి చికిత్స అందించారు. అధికారులు వెంటనే స్పందించి కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్పొరేట్ దవాఖానల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

మోర్తాడ్, డిసెంబర్ 7: సర్కారు దవాఖానల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. గోదావరి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అనీస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మోర్తాడ్‌లోని ప్రభుత్వ దవాఖానను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సర్కార్ దవాఖానలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సత్తెమ్మ, జమున, నర్సక్క, రమ, గంగామణి, దయాశ్ సింగ్, హరీశ్, కిషన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

హాసాకొత్తూర్‌లో బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోర్తాడ్, డిసెంబర్ 7: కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్, ఇనాయత్‌నగర్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. ఇనాయత్‌నగర్‌లో ఇద్దరికి మాజీసర్పంచ్ గంగాధర్ అందజేశారు. హాసాకొత్తూర్‌లో అదే గ్రామానికి చెందిన లక్ష్మికి రూ.11వేలు, సుప్రియకు రూ.16,500, ధర్మయ్యకు రూ.10,500, గణేశ్‌కు రూ.19వేలు, కమలకు రూ.18వేలు, నందితకు రూ.6వేలు, ప్రీతికి రూ.6500, రాజుకు రూ.8500, రాజన్నకు రూ.11500, ముత్తెమ్మకు రూ.14500, వనితకు రూ.9500, శోభకు రూ.10వేలు, ప్రభాకర్‌కు రూ.30వేలు, గంగారాంకు రూ.13500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెడ్డు కిరీటి, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, నోముల నరేందర్, గడ్డం శ్రీధర్, కోటగిరి వెంకటేశ్, కట్ట చిరంజీవి, గడ్డం భూమన్న, బంగ్లా ప్రవీణ్, జంగం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో ఆటో డ్రైవర్ల రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న ఆటో డ్రైవర్లు

నవీపేట,డిసెంబర్ 7: మండల కేంద్రంలోని బాసర ప్రధాన రోడ్డుపై ఆటో డ్రైవర్లు శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు ఫకీరా ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. ఈ సందర్భంగా ఫకీరా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చి, మరిచిపోయిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యంతో ఆటోలు సక్రమంగా నడవక కుటుంబం పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రీ బస్సును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

చట్టాలపై మరింత అవగాహన పెంచుకోవాలి

శక్కర్‌నగర్,డిసెంబర్ 7: పోలీసులు చట్టాలపై మరింత అవగాహన పెంచుకోవాలని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య అన్నారు. శనివారం బోధన్ న్యాయస్థానంలో పోలీసులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీ నరసయ్య ఆదేశాల మేరకు శిక్షణ తరగతులు నిర్వహించారు. భారతీయ న్యాయ సంహిత చట్టం -2023 విచారణ విధానం గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య క్లుప్తంగా వివరించారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత చట్టం -2023పై అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్‌రావు, బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ, రుద్రూర్ సీఐ ఆర్. కృష్ణ, రెంజల్ ఎస్సై సాయన్న, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఆర్. గంగాధర్, బోధన్ ఎక్సైజ్ ఎస్సై ఎండీ జలీలుద్దీన్, బోధన్ కోర్టు, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్‌లో అంబేద్కర్ వర్ధంతి

ఇజ్రాయెల్‌లో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆఫ్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నీరడి ప్రేమానంద్ (వెంకటాపూర్), రతీశ్, సుమన్‌కుమార్, ధీరజ్, విజయ్, దయాలింగం, రాకేశ్, జయసూర్య, రామ, ప్రశాంత్, సన్నీ, నవీన్, మహిపాల్, జైపాల్, ముత్తు పాల్గొన్నారు. -వేల్పూర్, డిసెంబర్ 7

ఆర్మూర్‌లో ముగ్గురి పిల్లల విక్రయం!

ఆలస్యంగా వెలుగులోకి.. కేసు నమోదు చేసిన పోలీసులు

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్7: నవమాసాలు మోసి కనిపెంచిన కుమారులను విక్రయించడం ఆర్మూర్‌లో కలకలం రేపింది. ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్య నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మూర్ మండలం మామిడిపల్లికి చెందిన భాగ్యలక్ష్మి తన ముగ్గురు కుమారులను పది నెలల క్రితం వివిధ ప్రాంతాల్లో విక్రయించింది. ఈ విషయం బయటికి పొక్కడంతో పోలీసులు భాగ్యలక్ష్మిని విచారించగా పిల్లలను విక్రయించినట్లు ఒప్పుకున్నది. సుర్బిర్యాల్‌కు చెందిన బత్తుల గంగాధర్‌కు రూ. లక్షకు, జగిత్యాలకు చెందిన వనజకు రూ.2లక్షలకు, భీంగల్‌కు చెందిన దేశబోయి నర్సయ్యకు రూ.1.2 లక్షలకు తన కుమారులను విక్రయించింది. దీంతో పోలీసులు ముగ్గురి పిల్లలను గుర్తించి అంకాపూర్‌లోని పొద్దుటూరి బాల ఆశ్రమానికి తరలించారు. పిల్లలను కొనుగోలు చేసిన వారితోపాటు పిల్లలను విక్రయించిన తల్లిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ శనివారం తెలిపారు.

మున్సిపల్ మడిగెలు సీజ్

శక్కర్‌నగర్, డిసెంబర్ 7: బోధన్ పట్టణంలోని మున్సిపాలిటీకి చెందిన మడిగెలను శనివారం మున్సిపల్ అధికారులు తాళాలు వేసి సీజ్ చేశారు. గతంలో వర్తక వాణిజ్యల కోసం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ మడిగెలను పలువురికి లీజ్‌కు ఇచ్చారు. ఒక్కో మడిగకు 25 ఏండ్ల కాల పరిమితి ఉండగా, ఈ ఏడాది నాటికి ముగిసింది. నోటీసులు ఇచ్చినా ఖాళీ చేయకపోవడంతో శనివారం మున్సిపల్‌కమిషనర్ వెంకటనారాయణ సమక్షంలో రెవెన్యూ అధికారి ఫారుఖ్ హైమాద్, ఆర్ఐ అంజ్‌మతూల్లబేగ్ మున్సిపల్ సిబ్బందితో కలిసి మడిగెలను సీజ్ చేశారు.

భూముల విషయంపై ఘర్షణ.. 11 మందిపై కేసు నమోదు

నవీపేట, డిసెంబర్ 7: ఎస్సారెస్పీ ముంపు భూముల కోసం ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకోగా.. 11 మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై వినయ్ తెలిపారు. మండలంలోని నాళేశ్వర్ గ్రామానికి చెందిన కొట్టే పోతన్న, కొట్టే కోటేశ్వర్‌కు నాళేశ్వర్-తుంగిని శివారులో ఉన్న ఎస్సారెస్పీ